ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
terms and conditions apply

గురువారం 04-06-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 353 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణం

### హాజరైన పలువురు ప్రముఖులు




## ఖచ్చితంగా తెలంగాణ భూమి పుత్రుల జాగిరే

### పవన్ కల్యాణ్‌కు కేటీఆర్ కౌంటర్

**న్యూస్ డెస్క్, 03 జూన్ (ఇది కద నిజం):** తెలంగాణ మీ అయ్య జాగీరా అంటూ జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇది ముమ్మాటికి తెలంగాణ భూమి పుత్రుల జాగిరే అన్నారు. తెలంగాణలో జనసేన పోటీ చేస్తుందని పవన్ చెప్పారు.. కానీ జనసేన కొత్తగా తెలంగాణలో పోటీ చేసేది ఏముందని కేటీఆర్ ప్రశ్నించారు. 2023 ఎన్నికల్లో బీజేపీతో కలిసి తెలంగాణలో జనసేన పోటీ చేశారని మొన్న మున్సిపల్ ఎన్నికల్లోనూ పవన్ పోటీ చేశారని గుర్తు చేశారు. ప్రాంతీయ వాదం ఉగ్రవాదం కంటే ప్రమాదకరం అని పవన్ అంటున్నారు. ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం ప్రాంతీయ వాదమా? దేశభక్తి గురించి మేము పవన్ కల్యాణ్ వద్ద పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదన్నారు. నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాటం చేసిన నేల ఇదని అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. మాకు పోరాటాలు, యుద్ధాలు, త్యాగాలు కొత్త కాదన్నారు.

**మా సెక్రటేరియట్‌లో పెత్తనం నడవదు:**

పవన్ కల్యాణ్ తెలంగాణ వస్తే 11 రోజులు తినలేదన్నారు. కానీ మేము విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకించామని ఇది మా జాతీయ వాదం అన్నారు. తెలంగాణలో జాతీయ వాదం, దేశభక్తి ఉందన్నారు. తెలంగాణకు వస్తున్న పరిశ్రమలను మోడీ గుజరాత్ కు తీసుకెళ్తున్నారు. జాతీయవాదం పేరుతో బీజేపీ చేస్తున్న ఆర్థిక ఉగ్రవాదాన్ని ఏమనాలన్నారు. ఏపీ డిప్యూటీ సీఎంగా, కళాకారుడిగా పవన్ కల్యాణ్ ను




అభిమానిస్తాం, గౌరవిస్తాం. కానీ వచ్చి మా సెక్రటేరియట్ లో కూర్చుని పెత్తనం చేస్తాం మా రాజకీయాల్లో తలదూరుస్తామంటే ఊరుకోమన్నారు. 60 ఏళ్ల పోరాటం చేసి మొన్నే కదా వేరు పడ్డది అన్నారు. ఇక్కడ తెలంగాణకు కేసీఆర్ అనే ఓజీ ఉన్నారని ఆయన చాలన్నారు.

గత ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తే ఇక్కడి ప్రజలే అడ్డుకున్నారని అన్నారు.

**నిరూపిస్తే రాజకీయాలకు గుడ్ బై:**

దశాబ్దకాలపు మా పరిపాలనలో సుసంపన్నమైన తెలంగాణను ఆవిష్కరించామని, మాకు కూడా కేసీఆర్ లాంటి పాలకుడు కావాలని అనుకునేలా పదేళ్ల పాలన సాగిందని కేటీఆర్ అన్నారు.

# తెలంగాణ పాలిటిక్స్‌లో సరికొత్త మలుపు

- పవన్ ఎంట్రీతో పొలిటికల్ బ్లాస్ట్
- తెలంగాణలో రాజుకున్న రాజకీయ రగడ
- సెంటిమెంట్ అస్త్రంతో కొత్త పోరు
- కాంగ్రెస్-జనసేన వార్ షురూ
- పవన్ చుట్టూ తిరుగుతున్న రాజకీయాలు
- తెలంగాణలో జనసేన జెండా ఎగరేస్తారా?
- బీఆర్ఎస్ మౌనం వెనుక మర్మం
- అవిర్భావ వేళ రాజకీయ అలజడి
- పవన్ వ్యాఖ్యలతో మళ్లీ చిచ్చు
- తెలుగు రాష్ట్రాల్లో హీట్ పెంచిన ఎపిసోడ్
- రానున్న ఎన్నికలకు ట్రైలరేనా?
- తెలంగాణ టూర్‌తో పవన్ దూకుడు
- రాజకీయ సమీకరణాలు మారనున్నాయా?
- సవాళ్లు.. ప్రతి సవాళ్లతో వేడి
- తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త టర్న్!



**న్యూస్ డెస్క్, 03 జూన్ (ఇది కద నిజం):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేళ మరోసారి సెంటిమెంట్ రాజకీయాలు మొదలయ్యాయి. హైదరాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత, పవన్ కళ్యాణ్ వర్సెస్ కాంగ్రెస్, తెలంగాణ వాదులుగా సాగిన సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాజకీయాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇప్పటికే ఎండవేడితో ఉక్కిరిబిక్కిరవుతున్న తెలుగు రాష్ట్రాలు రాజకీయ ఆరోపణలు, విమర్శలతో మరింత వేడెక్కాయి. పవన్ కళ్యాణ్ హైదరాబాద్ లో సభ ఏర్పాటు నిర్ణయం, దానికి పోలీసులు అనుమతులు ఇవ్వకపోవడం, చివరికి హైకోర్టుకు వెళ్లినా అక్కడ కూడా జనసైనికులకు నిరాశే మిగిలింది. చివరికి పవన్ కళ్యాణ్ ప్రెస్ మీట్ తో సరిపెట్టుకోగా, ఆయన మాటలతో రాష్ట్రంలో ఒక్కసారిగా సెంటిమెంట్ రాజకీయం రాజుకున్నది.

పవన్ కళ్యాణ్ గతంలో చేసిన వ్యాఖ్యలను ఆధారంగా చేసుకొని సోషల్ మీడియాతో పాటుగా కాంగ్రెస్? పార్టీ నేతలు, తెలంగాణ వాదులు ఆయనపై విరుచుకుపడుతున్నారు. ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు.

మిగతాది 2 లో..

## ఇళ్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ సమస్యకు ఫుల్ స్టాప్

### సీఎం కీలక ఆదేశాలు




## మందుబాబులకు గుడ్ న్యూస్

### ఇకపై 150ఏంఎల్, 200ఏంఎల్ పరిమాణాల్లోనూ మద్యం సీసాలు!




**న్యూస్ డెస్క్, 03 జూన్ (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ తీసుకున్న సరికొత్త నిర్ణయంతో మద్యం ప్రియులకు మంచి కిక్కు ఇచ్చింది. రాష్ట్రంలో ఇకపై సరికొత్త పరిమాణాల్లో 150ఏంఎల్ (మిల్లీలీటర్లు), 200ఏంఎల్ మద్యం సీసాలు కూడా మార్కెట్లోకి అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం కాకుండా, ఈ కొత్త సైజుల్లో మద్యం సీసాలను తయారు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ పలు ప్రముఖ లిక్కర్ తయారీ కంపెనీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి.

## తెలంగాణ, ఒడిశాలకు భారీ గుడ్‌న్యూస్

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు




**న్యూస్ డెస్క్, 03 జూన్ (ఇది కద నిజం):** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వివరించారు.

## ఐటీ నుంచి ఏఐ హబ్‌గా హైదరాబాద్

**న్యూస్ డెస్క్, 03 జూన్ (ఇది కద నిజం):** గ్లోబల్ ఐటీ రంగంలో తనదైన ముద్ర వేసిన హైదరాబాద్ నగరం.. ఇప్పుడు సరికొత్త సాంకేతిక విప్లవానికి వేదికగా మారుతోంది. సాధారణ ఐటీ సేవల దశ నుంచి ఒక అడుగు ముందుకేసి.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), హైపర్‌స్కేల్ డేటా సెంటర్ల హబ్‌గా అవతరిస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ ప్రాపర్టీ కన్సల్టెంట్ 'నైట్ ఫ్రాంక్ ఇండియా' విడుదల చేసిన ఇండియా డేటా సెంటర్ మార్కెట్ అప్‌డేట్ 2025 నివేదికలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. గత మూడేళ్ల కాలంలోనే హైదరాబాద్ తన లైవ్ ఐటీ సామర్థ్యాన్ని రెట్టింపు కంటే ఎక్కువ స్థాయికి పెంచుకోవడం విశేషం.




నివేదిక వివరాల ప్రకారం.. 2022 సంవత్సరంలో కేవలం 60.9 మెగావాట్లుగా ఉన్న హైదరాబాద్ లైవ్ ఐటీ సామర్థ్యం.. 2025 చివరి నాటికి ఏకంగా 151.4 మెగావాట్లకు చేరుకుంది. రాబోయే పదేళ్ల కాలంలో హైదరాబాద్‌లో దాదాపు 1.9 గిగావాట్ల సామర్థ్యంతో కూడిన డేటా సెంటర్ల అభివృద్ధి పనులు ప్రాథమిక దశలో ఉన్నాయి. దేశంలోనే అతిపెద్ద హైపర్‌స్కేల్ హబ్‌గా ఉన్న ముంబై మొత్తం సామర్థ్యం 3.9 గిగావాట్లు కాగా.. తర్వాతి స్థానంలో హైదరాబాద్ నిలిచి తన సత్తా చాటింది.

## దేశంలో తక్కువ వర్షాలు..

### రాష్ట్రాలకు కేంద్రం కీలక అలర్ట్



Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
గురువారం 04-06-2026

# ఖచ్చితంగా తెలంగాణ భూమి పుత్రుల జాగీరే పవన్ కల్యాణ్‌కు కేటీఆర్ కౌంటర్

మొదటి పేజీ తరువాయి




ఈ పదేళ్ల పాలనలో తెలంగాణ దేశానికి కొన్ని పాఠాలు నేర్పించిందని మన పథకాలను కేంద్రం, మరికొన్ని రాష్ట్రాలు కాపీ కొట్టాయన్నారు. కేటీఆర్ హయాంలో అభివృద్ధిలో తెలంగాణ నం.1గా నిలిచిందన్నారు. 3 శాతం జనాభా 5 శాతం జీడీపీ కాంట్రిబ్యూషన్ చేసిందని తెలంగాణ కంటే ఎక్కువ అభివృద్ధి ఏ రాష్ట్రంలోనూ జరగలేదన్నారు. ఇది తప్పని కాంగ్రెస్, బీజేపీ నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సవాల్ విసిరారు. నాలుగు కోట్ల ప్రజలు మా కుటుంబమే అని భావించి పాలించామని కానీ తెలంగాణ వస్తే ఒక కుటుంబమే బాగుపడిందని దుష్ప్రచారం చేశారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినందుకు బాధ లేదని తెలంగాణ వ్యతిరేకులు పదవిలో కూర్చువడమే బాధాకరం అన్నారు.

నినాదం రైజింగ్.. విధానం మాత్రం ఫాలింగ్:

6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ మాట తప్పిందని వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని రేవంత్, భట్టి చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ నినాదం రైజింగ్.. విధానం మాత్రం ఫాలింగ్ అని ఎద్దేవా చేశారు. రెండేళ్లుగా ప్రభుత్వ ఆదాయం పతనమవుతోందన్నారు. కరోనా కంటే కాంగ్రెస్ డేంజర్ అని ప్రజలకు అర్థమైందన్నారు. 2014 లో తెలంగాణలో సాగుభూమి విస్తీర్ణం 1.50 కోట్ల ఎకరాలు మాత్రమేనని కానీ 2023లో బీఆర్ఎస్ దిగిపోయే నాటికి సాగు విస్తీర్ణం 2.29 కోట్ల ఎకరాలకు చేరిందన్నారు. చివరి గింజ ధాన్యం కొంటామని తొలిగింజనే సరిగా కొనలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాంతియుత పంథా మారలేదన్నారు. అప్పులు చేయడంలో రేవంత్ ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు.

జర్నలిస్టులకు ఇళ్లస్థలాలపై:

ప్రభుత్వం చెబుతున్నట్లు ఫ్యూచర్ సిటీ ఏమీ లేదని అక్కడ భూములు ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములు అన్నారు. అందువల్ల ఈ భూములపై హరీశ్ రావు చెప్పిన మాటలు నిజమే అన్నారు. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. కానీ పేట్ బషీరాబాద్, మంచిరేవులు, బుద్వేలు ప్రాంతాంలో ఇవ్వొచ్చుకాదా అక్కడ చాలా భూములు ఉన్నాయన్నారు.

# ఇళ్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ సమస్యకు ఫుల్ స్టాప్.. సీఎం కీలక ఆదేశాలు

**న్యూస్ డెస్క్, 03 జూన్ (ఇది కద నిజం):** జిల్లాల్లో సుదీర్ఘకాలంగా పెండింగులో ఉన్న ఇళ్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జిల్లా స్థాయిలో ఎంత వరకు చేయగలరో చేయాలని... జిల్లా స్థాయిలో క్రమబద్ధీకరణ కుదరని పక్షంలో కేబినెట్‌కు తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ల నుంచి సమాచారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆర్టీజీ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ”రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఇళ్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ సమస్య చాలా కాలంగా పెండింగులో ఉందన్నారు సీఎం చంద్రబాబు... ఏదో ఒక రకమైన సాకు చూపి వాటిని పెండింగులో పెట్టేస్తున్నారన్నారు.. దీనికి ఫుల్ స్టాప్ పెట్టాలన్నారు. ప్రతీ జిల్లాలో క్రమబద్ధీకరించాల్సిన ఇళ్లు, ఇళ్ల స్థలాల జాబితాను సిద్ధం చేయాలి. ఈ మేరకు జిల్లా కలెక్టర్ల నుంచి సమాచారాన్ని తీసుకోండి. క్రమబద్ధీకరణకు సంబంధించి జిల్లాల స్థాయిలో ఎంత వరకు చేయగలిగితే.. ఆ మేరకు చేసేయాలి. అక్కడ సమస్య పరిష్కారం కాకుంటే... కేబినెట్లో పెట్టి వాటి క్రమబద్ధీకరణకు నిర్ణయం తీసుకుంటాం. ఎటువంటి వివాదాలు లేకుండా క్రమబద్ధీకరించ దగ్గ స్థలాలను ప్రతీ కేబినెట్‌కు తీసుకురావాలి. అప్పటికీ పూర్తి కానివి ఏమైనా ఉంటే... ఆ సమస్యను ఏ విధంగా పరిష్కరించేలా ఆలోచన చేద్దాం. ఇక గృహ నిర్మాణ శాఖలో పెండింగులో ఉన్న బిల్లుల చెల్లింపు ప్రక్రియను కూడా మొదలు పెట్టాలి. ఈ మేరకు గృహ నిర్మాణం – ఆర్థిక శాఖలు సమన్వయం చేసుకోవాలి.”అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

రాజవొమ్మంగి సీడీపీవో ఆత్మహత్య కారకులపై కఠిన చర్యలు

“ఇసుక అక్రమాలు అస్సలు జరగడానికి వీల్లేదు. ఏపీలో తవ్విన ఇసుక ఇతర రాష్ట్రాలకు వెళ్లకూడదు. రాష్ట్రాల సరిహద్దులు దాటిన వాహనాలను సీజ్ చేయండి.. ఈ విషయంలో కఠినంగా ఉండండి. ఇసుక లారీలను ట్రాకింగ్ పెట్టాలి. ఈ మేరకు టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. ఇసుక అక్రమంగా వేరే ప్రాంతాలకు వెళ్తే... వెంటనే అలర్ట్ మెసేజ్ వచ్చేలా మెకానిజం ఉండాలి. ఇప్పటికే 50 వేల వాహనాలకు జీపీఎస్ పెట్టి ట్రాకింగ్ చేస్తున్నాం.. అక్రమాలు జరగడానికి వీల్లేదు. ఈ మేరకు మైనింగ్–పోలీసులు కో–ఆర్డినేట్ చేసుకోవాలి. ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. ప్రభుత్వం అందించే ప్రతీ పథకం, అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కలిగితే.. ప్రభుత్వం అందించే సేవలకు సార్థకత లభిస్తుంది. ప్రజల్లోకి వెళ్లాలని... ప్రజలకు వివరించాలని చెప్పేది ప్రచారం కోసం కాదు... ప్రజలకు అవగాహన కల్పించడానికే అనేది ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. ప్రభుత్వ సేవల పట్ల అవగాహన కలిగితే... ప్రభుత్వం అందిస్తున్న సేవల పట్ల ప్రజల్లో సంతృప్తి పెరుగుతుంది. రాజవొమ్మంగి సీడీపీవో ఆత్మహత్య ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోండి. వర్క్ ప్లేసులో వేధింపులు ఉండకూడదు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవాలి. సమస్యలు ఉత్పన్నం అయ్యాక చర్యలు తీసుకోవడం కాదు... సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలి.”అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి పార్థసారథి, సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దేశంలో తక్కువ వర్షాలు..రాష్ట్రాలకు కేంద్రం కీలక అలర్ట్




**న్యూస్ డెస్క్, 03 జూన్ (ఇది కద నిజం):** దేశంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగా ఈ ఏడాది తక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న భారత వాతావరణ శాఖ హెచ్చరికలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వానాకాలం సీజన్‌పై దీని ప్రభావం పడకుండా ముందస్తు చర్యల కోసం రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలోని జిల్లాల్లో వెంటనే కంటింజెన్సీ ప్లాన్స్ (అత్యవసర ప్రణాళికలు) అమలు చేయాలని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వర్షపాతం తగ్గినా వ్యవసాయ రంగం సంక్షోభంలో పడకుండా చూసేందుకు ముందస్తు వ్యూహాలు సిద్ధం చేయాలని కేంద్రం సూచించింది.

రైతులకు తక్కువ నీటితో పండే విత్తనాలు పంపిణీ

తక్కువ వర్షపాతం ఉన్న పరిస్థితులను తట్టుకునేలా వ్యవసాయ శాఖలు ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కేంద్రం పేర్కొంది. ముఖ్యంగా తక్కువ నీటి లభ్యతతో సాగయ్యే, తక్కువ కాలంలోనే చేతికొచ్చే ప్రత్యామ్నాయ పంట విత్తనాలను అన్నదాతలకు పెద్ద ఎత్తున అందుబాటులో ఉంచాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఎల్‌నినో వల్ల ఉత్పన్నమయ్యే ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణంగా సిద్ధంగా ఉన్నాయని.. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్రం భరోసానిచ్చింది.

# మందుబాబులకు గుడ్ న్యూస్

## ఇకపై 150ఏంఎల్, 200ఏంఎల్ పరిమాణాల్లోనూ మద్యం సీసాలు!

మొదటి పేజీ తరువాయి

కంపెనీల అభ్యర్థనను పరిశీలించిన ఎక్సైజ్ శాఖ, పాత రూల్స్‌ను సవరిస్తూ తాజాగా అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

ధరల విధానంలో మార్పు లేదు

ఈ నూతన ఉత్తర్వులలో భాగంగా, కొత్త పరిమాణాల్లో వచ్చే మద్యం బాటిళ్లకు సంబంధించి ఒక కేసులో (బాక్స్) ఖచ్చితంగా ఎన్ని సీసాలు ఉండాలి అనే ప్యాకింగ్ నిబంధనలను కూడా ఎక్సైజ్ శాఖ స్పష్టంగా ఖరారు చేసింది. అయితే, కొత్త సైజుల్లో మద్యం వస్తున్నప్పటికీ ధరల విషయంలో ఎలాంటి అదనపు మార్పులు ఉండబోవని.. ప్రస్తుతం మార్కెట్లో అమల్లో ఉన్న ధరల విధానమే ఈ కొత్త పరిమాణంలోని సీసాలకు వర్తించనుందని అధికారులు స్పష్టం చేశారు. కాగా, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 90ఏంఎల్, 180ఏంఎల్, 375ఏంఎల్, 750ఏంఎల్ మరియు లీటర్ బాటిల్స్ విక్రయాలు సాగుతుండగా.. త్వరలోనే ఈ జాబితాలోకి 150ఏంఎల్, 200ఏంఎల్ సీసాలు కూడా చేరనున్నాయి.

# డాన్స్ మాస్టర్ పండు కారుకు ఘోర ప్రమాదం.. రెండు కాళ్లు ఫ్రాక్చర్!

మొదటి పేజీ తరువాయి



ఈ భీకర ప్రమాదంలో డాన్స్ మాస్టర్ పండుకు సంబంధించిన రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనతో పాటు వాహనంలో ఉన్న మరో ముగ్గురికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పందించి క్షతగాత్రులందరినీ చికిత్స నిమిత్తం తక్షణమే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అర్ధరాత్రి వేళ డ్రైవర్ నిద్రమత్తు, అలాగే వాహనం అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాద తీవ్రతను పరిశీలించి, ప్రమాదానికి గురైన మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# తెలంగాణ పాలిటిక్స్‌లో సరికొత్త మలుపు

మొదటి పేజీ తరువాయి

దీంతో కొద్ది రోజుల పాటు రాష్ట్రంలో జనసేన, పవన్ కళ్యాణ్ చుట్టూనే రాజకీయాలు తిరిగే అవకాశాలు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పవన్ పై విరుచుకుపడటంలో ప్రస్తుతానికి అయితే తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరు మీదున్నారు. పోటా పోటీగా ఆయనపై విమర్శలు, ఆరోపణలు, సవాళ్లు విసురుతున్నారు.

గులాబీ గప్ చుప్..

పవన్?కళ్యాణ్ విషయంలో బీఆర్ఎస్ నాయకులు మాత్రం ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఇంత వరకు పెద్ద నాయకులు ఎవ్వరూ మీడియా ముందు కానీ, సోషల్ మీడియాలో పెద్దగా స్పందించలేదు. ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. పవన్ కళ్యాణ్ వ్యవహారంపై ఏ విధంగా స్పందించాలనేది సమయం తీసుకోవాలని, కేసీఆర్ అభిప్రాయం, ఆలోచన తరువాత స్పందించే అవకాశం ఉందని సమాచారం. టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత రెండు రోజుల క్రితమే పవన్ పై వ్యాఖ్యలు చేశారు. తాజాగా పవన్‌కళ్యాణ్ ప్రెస్ మీట్ లో అనేక అంశాలపై స్పష్టత ఇచ్చారు. వచ్చే జీహెచ్ఎంసీ, అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో జనసేన పోటీ చేస్తుందని ప్రకటించారు. తానే స్వయంగా తెలంగాణలో పర్యటిస్తానని వెల్లడించారు. దీంతో రాబోయే ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తుందనే దానిపై స్పష్టత వచ్చింది. పవన్ కళ్యాణ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం వచ్చింది.

పవన్ వ్యాఖ్యలపై అభ్యంతరం

రాష్ట్రంలో పవన్ పర్యటనలతో మరింత ఉద్రిక్తత పరిస్థితి నెలకొనే అవకాశం కూడా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా, తెలంగాణ ఏర్పాటును అవమానపరుస్తూ గతంలో పవన్ చేసిన వ్యాఖ్యలపై పుష్కర కాలంగా తెలంగాణవాదులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ వస్తున్నారు. అయితే ఆ వ్యాఖ్యలను ఆయన ఏనాడూ వెనక్కి తీసుకున్నట్టుగా చెప్పకపోవడంతో వివాదం నడుస్తూనే ఉంది. ఇటీవల తమ పార్టీ పై తెలంగాణ చెందిన పలువురు విశ్లేషకులు చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా చేశారని, ఆ నేపథ్యంలో ఇక్కడ సభ పెట్టాలనుకోవడం, దానికి పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో ప్రెస్ మీట్ లో సుదీర్ఘంగా మాట్లాడారు.

టార్గెట్ కాంగ్రెస్ ..

పవన్? కళ్యాణ్ కూడా కాంగ్రెస్ ను టార్గెట్ చేస్తూ ముందుకు సాగారు. కాంగ్రెస్ నేతలు కూడా ఆయనకు పెద్ద ఎత్తున కౌంటర్‌లు ఇస్తున్నారు. రాష్ట్రంలో పవన్ వర్సెస్ కాంగ్రెస్‌లాగా వ్యవహారం సాగుతోంది. మిగిలిన పక్షాలు మాత్రం పైపైనే స్పందిస్తున్నాయి. పవన్ కళ్యాణ్ ఏపిసోడ్ ఎక్కడికి దారితీస్తుందో...? ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని కొంత ఆందోళన వ్యక్తం అయింది. కానీ ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు, ప్రభుత్వ వర్గాలు ఊపిరి పీల్చుకున్నాయి. అవిర్భావం దినోత్సవం వేళ శాంతి భద్రతల పరంగా ఎలాంటి సంఘటనలు జరుగుతాయోనని కొంత ఆందోళన చెందారు.

తెలంగాణ వాదులు కానీ, వారి ముసుగులో ఇంకా సంఘ విద్రోహ శక్తులు కానీ పవన్? కళ్యాణ్? ఇంటిపై, వారి అభిమానులపై చిన్న దాడి చేసినా పరిస్థితి విషమించేందని సర్వత్రా ఆందోళన వ్యక్తం అయింది. కానీ అవేవి జరగకుండా ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రాబోయే మరో రెండు మూడు రోజులు కూడా మాటల యుద్ధం కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు. వాస్తవంగా తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆంధ్ర, తెలంగాణ ప్రజల మధ్యలో ఎలాంటి తారతమ్యాలు, వైషమ్యాలు లేకుండా పరిస్థితులు సాఫీగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఏమైనా అవుతాయా? అనే ఆందోళనలో కొందరిలో వ్యక్తం అయినా చివరికి ప్రశాంతంగా ముగిసింది పవన్ కళ్యాణ్ ఎపిసోడ్.

# తెలంగాణ, ఒడిశాలకు భారీ గుడ్‌న్యూస్ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

మొదటి పేజీ తరువాయి

మొత్తం రూ.39,290 కోట్ల విలువైన 6 ముఖ్యమైన ప్రాజెక్టులు, పథకాలకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. ఈ భేటీలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం పెద్ద పీట వేసింది. వరంగల్ పరిధిలోని రెండు ప్రధాన జాతీయ రహదారులను నాలుగు లైన్ల రహదారులుగా విస్తరించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో వరంగల్ ప్రాంతంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడనుంది.

అదేవిధంగా ఢిల్లీ, పరిసర ప్రాంతాలలో (ఎన్సీఆర్) వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు ఒక మైలురాయి లాంటి రెండేళ్ల పథకాన్ని కేంద్రం ప్రకటించింది. ఢిల్లీలో కాలుష్యానికి 40 శాతం రవాణా రంగమే కారణం అవుతున్న నేపథ్యంలో.. నేషనల్ క్యాపిటల్ రీజియన్ ప్లానింగ్ బోర్డ్ (ఎన్సీఆర్పీబీ) ఆధ్వర్యంలో పాత ట్రక్కులు, బస్సులను రీప్లేస్ చేసి, క్లీనర్ మొబిలిటీని ప్రోత్సహించనున్నారు. ఇక ఒడిశా రాష్ట్ర ప్రయోజనాల కోసం కోస్టల్ హైవే ప్రాజెక్ట్ ఫేజ్–1కు ఆమోదం లభించింది. ఈ హైవే రామేశ్వర్ నుంచి కోణార్క్ మీదుగా పారాదీప్ వరకు సాగుతుంది. ఇది ఒడిశా దక్షిణ తీరం నుంచి మధ్య తీర ప్రాంతాన్ని కలుపుతూ సాగే అత్యంత కీలకమైన రహదారి. చివరగా బీహార్‌లోని ఖగరియా – పూర్ణియా మధ్య ఎన్‌హెచ్–31, ఎన్‌హెచ్–231 జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా విస్తరించనున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ ప్రాంతంలో ఉన్న ఎన్‌హెచ్–347బి రహదారి అప్‌గ్రేడేషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణం హాజరైన పలువురు ప్రముఖులు




**న్యూస్ డెస్క్, 03 జూన్ (ఇది కద నిజం):** కర్ణాటక రాజకీయాల్లో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా సాగుతున్న అధికార పీఠం ఉత్కంఠకు తెరదించుతూ.. కాంగ్రెస్ ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్ బుధవారం కర్ణాటక 18వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. బెంగళూరులోని లోక్ భవన్‌లో జరిగిన ఈ ఘనమైన వేడుకలో గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, సీఎం వీడి సతీషన్, తదితరులు హాజరయ్యారు. సీఎం డీకే శివకుమార్ వెంట మొత్తం 13 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో మాజీ సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర సిద్ధరామయ్యకు కూడా చోటు దక్కడం విశేషం.

కాగా, మే 2023లో కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు, సీఎం పదవి కోసం గట్టి పోటీ నెలకొంది. ఆ సమయంలో అధిష్టానం కుదిర్చిన అధికార భాగస్వామ్య ఒప్పందం ప్రకారం ఐదేళ్ల పదవీ కాలాన్ని సిద్ధరామయ్య, డీకే శివకుమార్ చెరిసగం పంచుకోవాల్సి ఉంది. అందులో భాగంగానే ఇప్పుడు సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు.

# ఐటీ నుంచి ఏఐ హబ్‌గా హైదరాబాద్

## మూడేళ్లలో రెట్టింపు, ముంబై తర్వాత దేశంలోనే రెండో స్థానం



హైదరాబాద్ గ్లోబల్ ఏఐ డేటా సెంటర్ హబ్‌గా ఎదగడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవలు ప్రధాన కారణమని నివేదిక పేర్కొంది. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో పాటు హై–డెన్సిటీ గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు, భారీ స్థాయి శిక్షణ కంప్యూట్, లిక్విడ్ కూలింగ్ టెక్నాలజీల ఏర్పాటుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రత్యేక ప్రోత్సాహకాలు అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని చెప్పింది.

హైదరాబాద్‌లో డేటా సెంటర్ల డిమాండ్ కూడా క్రమంగా మారుతోందని నివేదికలో వెల్లడైంది. 2024లో నగరం 19.2 మెగావాట్ల డేటా స్పేస్ వినియోగాన్ని నమోదు చేసింది. 2025లో ఈ డిమాండ్ కొంత మేర స్థిరంగా ఉన్నప్పటికీ.. మార్కెట్‌లో ఖాళీల శాతం సగటున 23 శాతంగా నమోదైంది. అంటే రాబోయే రోజుల్లో ఏఐ టెక్నాలజీ ఆధారంగా రానున్న భారీ డిమాండ్‌ను తట్టుకునేందుకు వీలుగా మార్కెట్ ప్రస్తుతం నిర్మాణ దశలో ఉందని నివేదిక విశ్లేషించింది. ఈ దూకుడు చూస్తుంటే భవిష్యత్తులో గ్లోబల్ ఏఐ మ్యాప్‌లో హైదరాబాద్ అగ్రస్థానంలో నిలవడం ఖాయంగా కనిపిస్తోంది.

# మమతకు మరో షాక్..

## టీఎంసీ రెబల్‌కు ప్రతిపక్ష నేత హోదా!



**న్యూస్ డెస్క్, 03 జూన్ (ఇది కద నిజం):** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు నిలువునా చీలిపోయే ప్రమాదంలో పడింది. పార్టీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నేతృత్వంలో దాదాపు 59 మంది రెబెల్ ఎమ్మెల్యేలు ఒక గ్రూపుగా ఏర్పడి, మమతా బెనర్జీ నాయకత్వానికి గట్టి సవాల్ విసిరారు.

స్పీకర్‌కు లేఖ -- అసలు ఏం జరిగింది?

తృణమూల్ కాంగ్రెస్‌కు మొత్తం 80 మంది ఎమ్మెల్యేలు ఉండగా, అందులో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ అంటే దాదాపు 59 మంది రెబెల్ ఎమ్మెల్యేలు బుధవారం కోల్‌కతాలోని అసెంబ్లీకి తరలివచ్చారు. తామంతా రితబ్రత బెనర్జీని లెజిస్లేటివ్ పార్టీ లీడర్‌గా ఎన్నుకున్నామని, ఆయన్నే అసెంబ్లీలో ప్రతిపక్ష నేత గా గుర్తించాలని కోరుతూ స్పీకర్ రతీంద్రనాథ్ బోస్‌కు మద్దతు లేఖలను సమర్పించారు. మరోవైపు మమతా బెనర్జీ పక్షం సీనియర్ నేత సొవన్దేబ్ చట్టోపాధ్యాయను ప్రతిపక్ష నేతగా నియమించాలని ప్రతిపాదించింది. అయితే, అంతకుముందు పార్టీ సమర్పించిన లేఖలో తమ సంతకాలను ఫోర్జరీ చేశారంటూ రితబ్రత బెనర్జీ, సందీపన్ సాహా వంటి నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేయడంతో ఈ వివాదం మొదలైంది. ఆ ఫిర్యాదు చేసిన కొద్ది నిమిషాల్లోనే వారిని టీఎంసీ బహిష్కరించినప్పటికీ, ఇప్పుడు మెజారిటీ ఎమ్మెల్యేలు రెబెల్స్ వైపు నిలబడటం గమనార్హం.

చట్టపరమైన సమీకరణాల సంగతేంటీ?

ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడకుండా ఉండాలంటే మొత్తం 80 మందిలో కనీసం 2/3 వంతు అంటే 54 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతానికి రితబ్రత బెనర్జీ వెనుక 58 నుండి 59 మంది ఎమ్మెల్యేలు ఉన్నందున, వారు “నిజమైన టీఎంసీ”గా క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉంది. రెబెల్ వర్గం సమర్పించిన లేఖలో మమతా బెనర్జీని పార్టీ “చైర్‌పర్సన్” గానే పేర్కొన్నారు. అయితే, పార్టీని కార్పొరేట్ శైలిలోకి మార్చడానికి ప్రయత్నిస్తున్నారంటూ అభిషేక్ బెనర్జీ లీడర్‌షిప్‌పై, ఆయన నిర్ణయాలపైనే తాము తిరుగుబాటు చేస్తున్నట్లు అసంతృప్త నేతలు స్పష్టం చేస్తున్నారు. మహారాష్ట్రలో ఏకనాథ్ షిండే తరహాలోనే ఇక్కడ కూడా వ్యూహం అమలువుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

కమిటీలు రద్దు చేసిన దీదీ

ఈ పరిణామాలపై మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. ఢిల్లీ వర్గాల కుట్రల వల్లే తమ పార్టీని చీల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, తాము దీనిపై పోరాడతామని కోల్‌కతా ధర్నా వేదికగా ప్రకటించారు. కాగా, పార్టీలో అంతర్గత తిరుగుబాటు తీవ్రం కావడంతో టీఎంసీ అధిష్టానం తక్షణ చర్యలు చేపట్టింది. పశ్చిమ బెంగాల్‌లోని అన్ని రకాల పార్టీ కమిటీలను, అనుబంధ సంఘాలను తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, నూతన కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తామని స్పష్టం చేసింది. కాగా ఎన్నికల ఓటమి గాయం మానకముందే, సొంత పార్టీ ఎమ్మెల్యేలే మెజారిటీ సంఖ్యతో తిరుగుబాటు చేయడం మమతా బెనర్జీకి అత్యంత ప్రతికూలమైన అంశంగా మారింది. స్పీకర్ తీసుకోబోయే తుది నిర్ణయంపైనే బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఎవరికి దక్కుతుందనేది ఆధారపడి ఉంది.

# మహిళా రిజర్వేషన్ చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలి

## - ఏలూరు జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వరకా శ్యామల



ఇది కద నిజం, కుక్కునూరు: మహిళా రిజర్వేషన్ చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఏలూరు జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వరకా శ్యామల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుక్కునూరు మండలంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ (నేషనల్ పెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్) 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ, రాష్ట్ర మహిళా సమాఖ్య పిలుపు మేరకు ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల అధ్వర్యంలో బుధవారం మండలంలోని సీతారామనగరంలో కాకాని తిరుపతమ్మ, బోనగిరిలో ఊకే సరోజని అధ్యక్షతన వేడుకలు జరిగాయి. ముందుగా జెండాను ఆవిష్కరించి అనంతరం ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్నీ రంగాల్లో రాణించి ప్రతిభ కనబరచాలని పేర్కొన్నారు. మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల సాధన కోసం ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఏడు దశాబ్దాల తరబడి నిరంతర పోరాటాలను చేస్తుందని గుర్తు చేశారు. నేటికీ మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు మహిళల ఐక్యత అవసరమని పేర్కొన్నారు. మహిళలకు సరైన ప్రాతినిధ్య లభిస్తేనే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని, దేశ అభివృద్ధి పుంజుకుంటుందని వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, భద్రత రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరపా రాణి, సోయం శ్యామల, ఇరపా తిరుపతమ్మ, గుండి యాదమ్మ, గంగాధరి, వరలక్ష్మి , అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5న మీరాలం మండిలో శ్రీ మహంకాళేశ్వరీ మహాభిషేకం, శ్రీనివాస కళ్యాణం



ఇది కద నిజం, హైదరాబాద్:పవిత్రమైన అధిక (పురుషోత్తమ) మాసం సందర్భంగా లోక కళ్యాణార్థం మీరాలం మండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయంలో ఈనెల 5వ తేదీన ప్రత్యేక పూజా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు దేవాలయం కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. చాముండేశ్వరి గురు దత్త పీఠం ఆస్థాన పండితులు కొడకండ్ల శ్రీరామ శరణ్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం వేళలో పంచామృతం, 108 కలశాలతో కూడిన 108 సుగంధ ద్రవ్యాలు, పళ్ళ రసాలతో అమ్మవారికి మహాభిషేకం నిర్వహించనున్నారు. ఈ పూజల్లో భాగంగా అమ్మవారి అలంకరణ, పుష్పార్చన, పంచ హారతి, ఆశీర్వచనం, మహా నైవేద్యం తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, అధిక మాసం పూజల్లో భాగంగానే శుక్రవారం సాయంత్రం 7 గంటలకు శ్రీనివాస కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించనున్నట్లు చైర్మన్ వెల్లడించారు. అలంకార బ్రహ్మ ఆత్రేయ ఆచార్యుల ఆధ్వర్యంలో సాగే ఈ వేడుకలో.. బాజాభజంత్రీలు, వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ చైర్మన్ గాజుల అంజయ్య నివాసం నుండి స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను ఊరేగింపుగా తీసుకెళ్లనున్నారు. కళ్యాణోత్సవం అనంతరం మహా నైవేద్యం, అన్న ప్రసాద వితరణతో పాటు కూచిపూడి నృత్యం, అన్నమయ్య కీర్తనలు వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు వివరించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# ఈనెల 15 నుంచి సింగరేణి ప్రాంతంలో కల్వకుంట్ల కవిత బాయిబాట

## కోల్ బెల్ట్ ప్రాంతంలో పర్యటన.. సింగరేణి కార్మికులతో మమేకం కానున్న టీఆర్ఎస్ చీఫ్

ఇది కద నిజం,హైదరాబాద్ : తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత ఈనెల 15 నుంచి సింగరేణి ప్రాంతంలో పర్యటించనున్నారు “బాయిబాట” పేరుతో సింగరేణి అండర్ గ్రౌండ్, ఓపెన్ కాస్ట్ గనుల వద్ద సింగరేణి కార్మికులతో టీఆర్ఎస్ చీఫ్ కవిత సమావేశాలు నిర్వహించనున్నారు. బాయిబాట మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఆరు రోజుల్లో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో కవిత పర్యటిస్తారు. ఈనెల 15న చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని మందమర్రి ఏరియాలో గల బొగ్గు గనుల ప్రాంతంలో పర్యటిస్తారు. 16న మంచిర్యాల నియోజకవర్గంలోని శ్రీరాంపూర్ ఏరియా. 17న రామగుండం నియోజకవర్గంలోని ఆర్ జీ -- 1 ఏరియా. 18న రామగుండం నియోజకవర్గంలోని ఆర్ జీ -- 2 ఏరియా. 19న మంథని నియోజకవర్గంలోని అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్, ఆర్ జీ -- 3 ఏరియా. 20న భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి ఏరియా బొగ్గు గనులు, ఓపెన్ కాస్ట్ గనుల వద్ద పర్యటించి సింగరేణి కార్మికులతో సమావేశమవుతారు

# బొల్లపెల్లి వెంకట్ నారాయణ మృతికి మార్నేని రవీందర్ రావు నివాళులు

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ టెస్కాబ్ చైర్మన్



**ఇది కద నిజం న్యూస్ ఐనవోలు/జూన్ 3**

హన్మకొండ జిల్లా:ఐనవోలు మండల కేంద్రానికి చెందిన బొల్లపెల్లి సురేష్, రాజేష్‌ల తండ్రి బొల్లపెల్లి వెంకట్ నారాయణ మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బరిగెల భాస్కర్,వాకిటి చందర్ రెడ్డి,కొత్తూరి సునీల్,గడ్డం రమేష్,గడ్డం మురళి,బొల్లపెల్లి వెంకన్న,ఏలియా తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట మండల కేంద్రంలో విషాదం

## బస్టాండ్‌లో యువకుడు అకస్మాత్తుగా మృతి



ఇది కద నిజం:నవాబుపేట మండల కేంద్రంలో ఓ యువకుడు అకస్మాత్తుగా మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికులు మరియు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నవాబుపేట మండలం మీనపల్లి గ్రామానికి చెందిన మంగలి పాండు (25) అనే యువకుడు ప్రస్తుతం బంటారంలో తన అమ్మమ్మ వద్ద నివాసం ఉంటున్నాడు. అయితే, రెండు రోజుల క్రితం బంధువుల ఇంట్లో జరిగిన ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు అతను ఆర్కతల గ్రామానికి వచ్చాడు. వేడుక ముగిసిన తర్వాత తిరిగి వెళ్లేందుకు నవాబుపేట బస్టాండ్‌కు చేరుకున్నాడు. ఊరికి బస్సు ఎక్కే క్రమంలో బస్టాండ్‌లోనే అతను అకస్మాత్తుగా కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. గతంలో కూడా పాండుకు కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నాయని, ఆ ఆరోగ్య సమస్యల కారణం చేతనే అతను అకస్మాత్తుగా మరణించి ఉంటాడని మృతుని బంధువులు పేర్కొన్నారు. ఈ ఘటనతో మీనపల్లి మరియు బంటారం గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

# చట్ట సభల్లో మహిళలకు ప్రాతినిధ్యం వహించాలి

## : భారత జాతీయ మహిళా సమాఖ్య డిమాండ్




ఇది కద నిజం, రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సిపిఐ మండల కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్‌లో భారత జాతీయ మహిళా సమాఖ్య (NFIW) రాజేంద్రనగర్ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం కన్యగారి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన NFIW రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఫాతిమా మాట్లాడుతూ, పార్లమెంటేరియన్ గీతా ముఖర్జీ పోరాటాల ఫలితంగా తెరపైకి వచ్చిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం నేటికీ బూటకపు వాగ్దానాలు, కుంటి సాకులతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఎటువంటి ముందస్తు నిబంధనలు లేకుండా ఈ బిల్లును తక్షణమే అమలు చేసి చట్టసభల్లో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం రాజేంద్రనగర్ మండల మహిళా సమాఖ్య కమిటీని యధావిధిగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు. నూతన కమిటీలో అధ్యక్షురాలిగా కే. మునేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా కన్యగారి లక్ష్మి, సహాయ కార్యదర్శులుగా కే. వాణి, ఎం. సుగుణ, మౌనిక, ఉపాధ్యక్షులుగా సయ్యద్ రేష్మ, శాంతమ్మ, జ్యోతి ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా వి. సునీత, వి. సుమలత, కాన్దారి భారతమ్మ, ఎం. సరూప, పద్మా గౌడ్, కే. శారద, జి. రాములమ్మ, ఊర్మిళ, సుజాత, వనమ్మ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, సహాయ కార్యదర్శి దర్శనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై సమీక్ష

## హెచ్‌డీఎస్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జుక్కల్, జూన్ 3: జుక్కల్, పిట్లం మండల కేంద్రాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో బుధవారం నిర్వహించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్‌డీఎస్) కమిటీ సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రయోగశాల సేవలు, అవసరమైన మందుల లభ్యత, నర్సింగ్ సిబ్బంది కొరత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. రోగులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వైద్య సేవలు పొందేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య సేవల సమన్వయ అధికారి భాస్కర్, ఆసుపత్రి వైద్యులు, హెచ్‌డీఎస్ కమిటీ సభ్యులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఓయూ ఆర్ట్స్ కాలేజీలో ఘనంగా తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు




ఇది కద నిజం, హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తెలంగాణ ట్రబుల్ షూటర్ తన్నీరు హరీష్ రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి , విద్యార్థులందరికీ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ గడ్డపై ఉద్యమ నేత, ట్రబుల్ షూటర్, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీష్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాము. బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు భారీ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేస్తూ హరీష్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ ఉద్యమంలోనూ, రాష్ట్ర అభివృద్ధిలోనూ హరీష్ అన్న పోషించిన పాత్ర చిరస్మరణీయం. ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం, నాయకత్వం యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం. హరీష్ అన్నకు భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శులు జంగయ్య, నాగారం ప్రశాంత్, మిథున్ ప్రసాద్, నాగేందర్ రావు, అవినాష్, శ్రీకాంత్, రాకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# వెంకట సాయి నగర్ కాలనీలో సీసీ రోడ్ల మంజూరుకు ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డికి వినతిపత్రం అందజేత



ఇది కద నిజం:వెంకట సాయి నగర్ కాలనీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను తక్షణమే మంజూరు చేయాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు ఏ. విజయేందర్ రెడ్డి, కాలనీ సభ్యులు మరియు టీం సభ్యులతో కలిసి ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్. రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో సరైన రోడ్లు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో రహదారులు పూర్తిగా బురదమయంగా మారి రాకపోకలు సాగించడం కష్టతరంగా మారుతుందని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు జారి పడే ప్రమాదం కూడా అధికంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ, పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లకు అవసరమైన నిధులు మంజూరు చేసి పనులను త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్. రెడ్డి, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సీసీ రోడ్ల మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు రమేష్ గౌడ్, రవికుమార్, సంజీవ్, ఐలేష్ యాదవ్, రమేష్ యాదవ్, శంకర్, రమేష్ శెట్టి, గోపాల్, సర్వ సత్తయ్య యాదవ్‌లతో పాటు టీం సభ్యులు ఆర్. గోవింద్, జి. అశోక్, బి. చలపతి రావు, సి.హెచ్. శ్రీనివాస్ గౌడ్, కొల్ల నవీన్ కుమార్, భూపతి నరసింహ, విద్యాసాగర్, రామకృష్ణ, శివ, బాల కొమురయ్య, నరేష్, జగన్, స్వామి, చంద్రం చారి, గణేష్, హుసేన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంజక్షన్ ఇచ్చిన పది నిమిషాల్లో వ్యక్తి మృతి

## పిట్లం ఆసుపత్రి ఘటనపై కేసు నమోదు




ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జూన్ 3: పిట్లం మండల కేంద్రంలోని యశోదాదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వృద్ధుడు మృతి చెందిన విషాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిజాంసాగర్ మండలం నర్సింగరావుపల్లి గ్రామానికి చెందిన కాంట్రపల్లి సాయిలు (68) తీవ్ర జ్వరంతో బాధపడుతూ మంగళవారం ఉదయం తన కుమారుడు రాజుతో కలిసి పిట్లంలోని సదరు ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చారు. అక్కడ ఉన్న వైద్యుడు శంకర్ బాధితుడిని పరీక్షించి రెండు ఇంజక్షన్లు ఇచ్చారని, ఆ తర్వాత సుమారు పది నిమిషాల వ్యవధిలోనే సాయిలు ప్రాణాలు కోల్పోయారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుడు నిర్లక్ష్యంగా ఇచ్చిన ఇంజక్షన్ల కారణంగానే తన తండ్రి మృతి చెందాడంటూ కుమారుడు రాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపడుతున్నట్లు పిట్లం ఎస్సై ఆంజనేయులు మీడియాకు వెల్లడించారు.

# టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవితతో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ భేటీ



ఇది కద నిజం:తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవితతో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ భేటీ అయ్యారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో హైదరాబాద్ బ్రిటిష్ హైకమిషన్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ నళిని రాఘురామన్ తో కలిసి డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ మర్యాద పూర్వకంగా కవితను కలిశారు. భారత్ -- యునైటెడ్ కింగ్ డమ్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, ఇతర అంశాలపై చర్చించారు. సమావేశంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# మోత్య తండా దాహార్తి తీర్చిన యువ సర్పంచ్ భూక్యా నరేష్

## నూతన బోరు ఏర్పాటు - గ్రామస్తుల హర్షం, సర్పంచ్‌కు అభినందనల వెల్లువ

**ఇది కద నిజం న్యూస్ పర్వతగిరి/జూన్3**



ఎండాకాలం తీవ్రతతో నీటి ఎద్దడి నెలకొన్న పర్వతగిరి మండలం మోత్య తండాలో గ్రామ సర్పంచ్ భూక్యా నరేష్ చొరవతో ప్రజల దాహార్తి తీరింది. గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉన్న విషయాన్ని గుర్తించిన సర్పంచ్ నరేష్, వెంటనే స్పందించి చెరువు సమీపంలో నూతనంగా బోరు వేయించారు. గ్రామస్తుల సమక్షంలో చేపట్టిన బోరు పనుల్లో నీరు పుష్కలంగా పడటంతో తండావాసులు హర్షం వ్యక్తం చేశారు. ఏళ్లనాటి నీటి సమస్య తీరడంతో సర్పంచ్‌కు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చిన్న వయసులోనే ప్రజా సేవలో అడుగుపెట్టి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన భూక్యా నరేష్, అంకితభావంతో పనిచేస్తూ గ్రామాభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్నారని గ్రామ పెద్దలు ప్రశంసించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరించేందుకు ఆయన చూపిస్తున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,యువ నాయకులు, తండావాసులు పాల్గొన్నారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
గురువారం 04-06-2026

# బరాబర్.. తెలంగాణ మా అయ్యాతాతల జాగీరే

## మా గడ్డపై తిక్క చేష్టలు చేస్తే పొలిమేర దాకా తరిమికొడతాం పవన్ కళ్యాణ్ ను హెచ్చరించిన టీఆర్ఎస్ నాయకుడు చిలుక ప్రవీణ్



ఇది కద నిజం,హైదరాబాద్:

మిస్టర్ పవన్ కళ్యాణ్ తెలంగాణ బరాబర్ మా అయ్యాల, తాతల జాగీరేనని చిలుక ప్రవీణ్ అన్నారు. తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని, భావోద్వేగాలను రెచ్చగొట్టేలా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. అటు తెలంగాణ ఉద్యమంతో సంబంధం లేని పార్టీలతో ఉద్యమకారుల గుర్తింపా అంటూ టీఆర్ఎస్ నేత మహేందర్ రెడ్డి మండిపడ్డారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో చిలుక ప్రవీణ్, మహేందర్ రెడ్డి వేర్వేరుగా ప్రెస్ మీట్ నిర్వహించారు.

### పొలిమేర దాకా తరిమికొడతాం

తెలంగాణలో తిక్క చేష్టలు చేస్తే పొలిమేరదాకా తరిమికొడతామని పవన్ కళ్యాణ్ ను చిలుక ప్రవీణ్ హెచ్చరించారు. ఎంత అహంకారం కాకపోతే తెలంగాణను పాకిస్తాన్, పాలస్తీనాలతో పోల్చుతావా అని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ చేతగానీ తనంతో పవన్ కళ్యాణ్ రెచ్చగొట్టే రాజకీయాలు చేసున్నారని ప్రవీణ్ విమర్శించారు. పవన్ మాట్లాడిన మాటలకు కవిత సీఎంగా ఉండి ఉంటే పవన్ కల్యాణ్‌ను ఇప్పటికే అరెస్ట్ చేసి ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేర్పించేవారన్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ సైలెంట్ గా ఉండటం విచారకరమని అన్నారు. రేవంత్ రెడ్డి, బీజేపీ, బీఆర్ఎస్ ఇచ్చిన ధైర్యంతోనే పవన్ కళ్యాణ్ తెలంగాణ గడ్డపై విర్రవీగుతున్నారన్నారు. ఏపీలోనే దిక్కులేని పవన్ కేవలం తన ఆస్తులను కాపాడుకోవటానికి ఇక్కడ రాజకీయాల డ్రామా ఆడుతున్నాడన్నారు. నవ నిర్మాణ సభ అని చెప్పిన పవన్ కళ్యాణ్... తెలంగాణలో రైతుల సమస్యపై ఎందుకు మాట్లాడలేదో చెప్పాలన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొడుతుంటే ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. కోడి చెరువు కబ్జాపై స్పష్టత ఇవ్వాలన్నారు. భవిష్యత్తులో టీడీపీ, బీజేపీ, అవసరమైతే బీఆర్ఎస్ పార్టీని కలుపుకొని పోయేందుకు కూడా పవన్ సిద్ధంగా ఉన్నాడని అన్నారు. గద్దరన్నకు వెహికిల్ కొనిచ్చానని గొప్పలు చెప్పుకుంటూ ఆయనను పవన్ కళ్యాణ్ అవమానించారన్నారు. తెలంగాణ లో పోటీ చేస్తామంటూన్న జనసేనకు తాము స్వాగతం పలుకుతున్నామని చెప్పారు. పవన్ కళ్యాణ్ తెలంగాణలో పోటీ చేసి నోటా తో పడవచ్చని తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. మీడియా సమావేశంలో టీఆర్ఎస్ నేతలు మంచాల వరలక్ష్మి, దండెం ఆనంద్ పాల్గొన్నారు.

### ఉద్యమంతో సంబంధం లేని పార్టీలతో ఉద్యకారుల గుర్తింపా?

తెలంగాణ ఉద్యమంతో ఏమాత్రం సంబంధం లేని తెలంగాణను వ్యతిరేకించిన పార్టీలతో ఉద్యమకారుల గుర్తింపా అని టీఆర్ఎస్ నేత మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం జూన్ 4 న ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానించిన పార్టీల జాబితా చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో టీఆర్ఎస్ నేతలు పాలె నిషా, హుస్సేన్ లతో కలిసి ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణను వ్యతిరేకించిన టీడీపీ, వైసీపీ లను ఎందుకు ఆహ్వానించారని ఆయన ప్రశ్నించారు. ఆమ్ ఆద్మీ, నేషనల్ పీపుల్స్ పార్టీ కి తెలంగాణ ఉద్యమంతో ఏం సంబంధమో చెప్పాలన్నారు. తెలంగాణను వ్యతిరేకించిన ఎంఐఎం, సీపీఎం లను ఎలా పిలుస్తారని నిలదీశారు. నిజంగా ఉద్యమకారులను గుర్తించాలనే చిత్తశుద్ధి ఉంటే నిఖార్సైన ఉద్యమపార్టీలు, ఉద్యమకారులను పిలవాలన్నారు. తెలంగాణ పోరాటంలో కీలకంగా ఉన్న తెలంగాణ రక్షణ సేన చీఫ్ కవిత ని, తెలంగాణ జన సమితిని సమావేశానికి ఎందుకు పిలవాలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఉద్యమకారుల అంశంపై పెద్ద ఎత్తున భూపోరాటం చేస్తామని కవిత హెచ్చరించిన తర్వాతే ఈ ప్రభుత్వంలో చలనం వచ్చిందన్నారు. ఉద్యమకారుల గుర్తింపు అంశంలో చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తే మాత్రం కచ్చితంగా రేవంత్ సర్కార్ ప్రజావ్యతిరేకత, ఉద్యమకారుల ఆగ్రహం చవిచూడక తప్పదని హెచ్చరించారు.

# కరుణాలయంలో జి ఏఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ధర్మసాగర్, జూన్ 3 (ఇది కద నిజం):**



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంగారపు ఆదాము మరణించి తొమ్మిది నెలలు పూర్తైన సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం గంగారపు ఆదాము-శాంతమ్మ ఫౌండేషన్ (జి ఏఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండలంలోని కరుణాపురం గ్రామంలో ఉన్న కరుణాలయం అనాథాశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ గంగారపు అజయ్ ఆదాం మాట్లాడుతూ, తల్లిదండ్రులు లేని చిన్నారులకు ఆశ్రయం కల్పిస్తూ విద్య, ఆహారం, సంరక్షణ అందిస్తున్న కరుణాపురం విచారణ గురువులు ఫాదర్ సుధాకర్ మరియు కరుణాలయం డైరెక్టర్ ఫాదర్ సుమన్ సేవలను అభినందించారు. సమాజంలో నిరుపేదలు,అనాథలు,వృద్ధులు, ఒంటరి మహిళలకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మానవసేవే మాధవసేవ అనే భావనతో జి ఏఎస్ఎఫ్ ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ నెల జూన్ 14న ధర్మసాగర్‌లోని పునీత అంతోని వారి దేవాలయంలో ఫాదర్ కొలంబో హాస్పిటల్స్,మెడికల్ కాలేజ్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవడంతో పాటు రక్తదాన శిబిరంలో పాల్గొని ప్రాణదాతలుగా నిలవాలని కోరారు. రక్తదానం చేసిన వారికి ప్రత్యేక సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు భవిష్యత్తులో అవసరమైన సమయంలో రక్తం పొందే అవకాశాన్ని కూడా కల్పిస్తామని తెలిపారు. అనంతరం కరుణాలయంలోని చిన్నారులు, సిబ్బందికి అన్నదానం నిర్వహించి భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో కార్తీక్, గోపాల్, రమేష్, సుధాకర్, ప్రఫుల్, ప్రణయ్ తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ఆధ్యాత్మిక, సేవాభావ వాతావరణంలో సాగింది.

# స్వచ్ఛ గ్రామం వైపు హౌజ్ బుజుర్గు అడుగులు- సర్పంచ్ సయ్యద్ మౌలా

## తడి--పొడి చెత్తపై అవగాహన -- ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**ఆత్మకూరు, జూన్ 3 (ఇది కద నిజం న్యూస్)**

గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ గ్రామం సాధ్యమవుతుందని హౌజ్ బుజుర్గు గ్రామ సర్పంచ్ సయ్యద్ మౌలా పేర్కొన్నారు. బుధవారం హౌజ్ బుజుర్గు గ్రామంలో సర్పంచ్ సయ్యద్ మౌలా, పంచాయతీ కార్యదర్శి అమిత రెడ్డి ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్త వర్గీకరణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సయ్యద్ మౌలా మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. హౌజ్ బుజుర్గును ఆదర్శ పారిశుధ్య గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజల సహకారం అవసరమని కోరారు. పంచాయతీ కార్యదర్శి అమిత రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లలోనే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్త వర్గీకరణ ద్వారా గ్రామంలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడతాయని వివరించారు. అవగాహన కార్యక్రమం అనంతరం, మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న మహిళా కూలీలకు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల చేతుల మీదుగా ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూలీలు తమ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మజ్జిగ పంపిణీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోడిగే లక్ష్మి రాంబాబు, వార్డు సభ్యులు నేరెళ్ల రాజు, పెండేల కరుణాకర్, కరీంబి బషీర్, గిరిబి హుస్సేన్, కమల్, సలీంపాషా, యుగేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఒన్నాల చిన్ని, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హరీష్ రావు నిజమైన ప్రజా నాయకుడు

## :మాజీ డైరెక్టర్ ఏకాంతం గౌడ్

## పర్వతగిరిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో హరీష్ రావు జన్మదిన వేడుకలు

**ఇది కద నిజం న్యూస్ పర్వతగిరి /జూన్ 3**



వరంగల్ జిల్లా:పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఏనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్ ఆధ్వర్యంలో మండల నాయకులు కేక్ కట్ చేసి హరీష్ రావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టాపురం ఏకాంతం గౌడ్ మాట్లాడుతూ,2001 నుంచి తెలంగాణ సాధన కోసం ఉద్యమించి,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో నడిచిన నిజమైన ప్రజా నాయకుడు హరీష్ రావు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి,రాష్ట్ర సాధన తర్వాత ఆర్థిక శాఖ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా విశేష సేవలు అందించారు. అని కొనియాడారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అభివృద్ధికి హరీష్ రావు కృషి ఎనలేనిది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రైతన్నలను, పారిశ్రామికవేత్తలను ఆదుకున్నారు. ప్రజల కోసం కేసీఆర్ ఏ పని చెప్పినా క్షణాల్లో ముందుండి పరిష్కరించే నాయకుడు. ప్రస్తుతం రైతన్నల కోసం,ప్రభుత్వ ఉద్యోగుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తూ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి హరీష్ రావు"అని అన్నారు. హరీష్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సోమవరం గ్రామ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, పర్వతగిరి గ్రామ అధ్యక్షుడు మెరుగు వెంకన్న,జంగిలి బాబు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జూలపల్లి దేవేందర్ రావు,పిట్టల రాజు, చిన్నపాక శ్రీకాంత్,యాసారపు సురేష్,గడల రాజు,దేశబోయిన చేరాలు, బందారపు రంజిత్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే నాగరాజు

## మడికొండలో మహిళల పెట్రోల్ బంక్‌కు శంకుస్థాపన-కలెక్టర్,ఎంపీ, ఎమ్మెల్యే,కుడా ఛైర్మన్ హాజరు

**ఇది కద నిజం న్యూస్ , హనుమకొండ/జూన్ 3**



హన్మకొండ జిల్లా మడికొండ మహిళా ప్రాంగణంలో మహిళా వారోత్సవాల సందర్భంగా మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న పెట్రోల్ బంక్‌కు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ,"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే" అని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని,మహిళల పేరుమీదే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే మహిళా సంఘాలకు అధిక మొత్తంలో వడ్డీలేని రుణాలను అందిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై విమర్శలు వచ్చినా, మహిళలను కేవలం ప్రయాణికులుగానే కాకుండా ఆర్టీసీ వ్యవస్థలో భాగస్వాములు, యజమానులుగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు. మడికొండలో మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు కావడం ఆనందదాయకమని, మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ప్రభుత్వ పథకాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. మహిళలు విద్యావంతులు,ఆర్థికంగా స్వావలంబులు అయినప్పుడే కుటుంబం,సమాజం అభివృద్ధి చెందుతుందని,మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అధికారులు,స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సభకు పర్మిషన్ ఇవ్వకపోతే పవన్ రేవంత్ రెడ్డిని ఎందుకు ప్రశ్నించలేదు: పేర్ని నాని



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ నేత పేర్ని నాని స్పందించారు. మీడియాతో మాట్లాడిన ఆయన, రాజకీయ అంశాలపై పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలను ప్రశ్నిస్తూ పలు అంశాలను ప్రస్తావించారు.

సభలు, సమావేశాలకు అనుమతుల అంశంపై మాట్లాడిన పేర్ని నాని, గతంలో అనుమతులు నిరాకరించిన సందర్భాల్లో పవన్ కల్యాణ్ స్పందించిన విషయాన్ని గుర్తు చేశారు. అదే తరహాలో ఇతర రాష్ట్రాల్లోనూ అనుమతుల విషయంలో స్పష్టత కోరాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పవన్ కల్యాణ్ నిర్వహించిన మీడియా సమావేశం, అందులో ప్రస్తావించిన అంశాలపై కూడా ఆయన విమర్శలు చేశారు. ప్రజా సమస్యలు, ఎన్నికల హామీలు, పాలనకు సంబంధించిన విషయాలపై రాజకీయ నాయకులు స్పష్టమైన వైఖరి వెల్లడించాలని సూచించారు. ఇదిలా ఉండగా, పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణలోనూ రాజకీయ ప్రతిస్పందనలు కొనసాగుతున్నాయి. పలువురు కాంగ్రెస్ నాయకులు, మంత్రులు తమ అభిప్రాయాలు వెల్లడించగా, బీఆర్ఎస్ నేతలు కూడా స్పందించారు. ఈ పరిణామాలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ చర్చ మరింత వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పరస్పర విమర్శలు కొనసాగుతుండగా, రాజకీయ వర్గాల్లో ఈ అంశం ప్రధాన చర్చగా మారింది.

# తెలంగాణ రక్షణ సేన నే ఈ రాష్ట్రం లో ప్రత్యామ్నాయం

## డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ తెలంగాణ రక్షణ సేన మానుకోట ఇంచార్జ్

**ఇది కద నిజం న్యూస్ ,మహబూబాబాద్ జిల్లా.**






తెలంగాణ రక్షణ సేన మహబూబాబాద్ జిల్లా నాయకుల సమావేశం ఈరోజు జిల్లాలోని షాదీ ఖానా యందు జిల్లా నాయకులు మహబూబాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ గంధసిరి వేణు నాయకత్వం లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మానుకోట జిల్లా తెరాసే పార్టీ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర పరిశీలకులు కిషన్ నాయక్, రెండు నియోజకవర్గాల రాష్ట్ర పరిశీలకులు అభిలాష్ గౌడ్ హాజరైనారు,ఈ సందర్భంగా మానుకోట జిల్లా ఇంచార్జ్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా గద్దె ల కార్యక్రమాన్ని గ్రామ గ్రామ నా నిర్వహణ చేయటానికి సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నాం అన్నారు ముందుగా 18 మండలాలు 03 మున్సిపాలిటీలో ఈ కార్యక్రమం నిర్వహణ చేస్తామని తర్వాత గ్రామీణ స్థాయిలో అన్ని గ్రామాల్లో తెరాసే జెండా ఎగురా వేస్తాం అన్నారు. ఈ రాష్ట్రము లో రాబోయే రెండేళ్లలో అధికారం లోకి వస్తామని దిమా వ్యక్తం చేశారు. పాంచా జన్య హామీలు ప్రజల్లోకి తీసుకెళ్ళితే చాలు ప్రజలే తెరాసే కు బ్రహ్మ రథం పడతారని అన్నారు. గిరిజన జిల్లా గా ఉన్న మానుకోట జిల్లాలో గిరిజనులను ఫారెస్ట్ అధికారులు వేదిస్తున్న మురళి నాయక్ పట్టించుకోవడం లేదని ప్రతిపక్ష నాయకులు రవీందర్ రావు, శంకర్ నాయక్, సత్యవతి రాథోడ్ లు ప్రతిపక్షం గా ప్రశ్నించకుండా ఇంట్లో కూర్చుంటున్నారని ఏద్దేవా చేసారు, తధానంతరం 100 మంది యువకులు శ్రీకాంత్ గౌడ్ సమక్షంలో తెరాసే పార్టీ లో చేరారు,ఈ కార్యక్రమం లో డోర్నకల్ ఇంచార్జి బోడ అనిల్ నాయక్, తెరాసే జిల్లా నాయకులు సట్ల శోభా, నాగిరెడ్డి, అసిఫ్ అలీ, శ్యామ్ గౌడ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటి పట్టాలను అందజేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



చర్ల మండలంలో కలివేరు గ్రామంలో ఇందిరమ్మ ఇంటి పట్టాలను 25 మందికి, పెద్ద మిడిసిలేరు గ్రామంలో 23 మంది లబ్ధిదారులకు మిగిలిన డబల్ బెడ్ రూం ఇల్లును ఇందిరమ్మ ఇండ్లు మార్చి పట్టాలను అందజేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పేదల పాలిట వరంగా మారాయి. పేదవారి సొంతింటి కల నెరవేరుతున్న సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుమల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క, రెవెన్యూ - గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి కి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని శాలువాతో సత్కరించిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులు.